# పదవ తరగతి

## 9 మరియు 10వ తరగతి సాంఘిక శాస్త్రం ప్రశ్నాపత్రం రూపొందించడానికి సూచనలు

- సాంఘిక శాస్త్రం SA (సమ్మేటివ్ అస్సెస్మెంట్) కు మొత్తం 80 మార్కులు కేటాయించడం జరిగినది.
- SA ప్రశ్నాపత్రంలో రెండు భాగాలు ఉంటాయి. అవి పార్ట్ A, పార్ట్ B.
- SA కి కేటాయించిన 80 మార్కులకు సంబంధించి ప్రశ్నాపత్ర రూపకల్పనలో ప్రశ్నల కేటాయింపు క్రింది విధంగా ఉండాలి.

| | ప్రశ్నల రకం | కేటాయించిన ప్రశ్నలు | రాయవలసిన ప్రశ్నలు | కేటాయించిన మార్కులు | మొత్తం మార్కులు | కేటాయించిన సమయము |
|---|---|---|---|---|---|---|
| Part–A | అతి లఘు సమాధాన ప్రశ్నలు [VSAQ] | 06 | 06 | 02 | 12 | 2 గంటల 30 నిమిషాలు. |
| | లఘు సమాధాన ప్రశ్నలు [SAQ] | 06 | 06 | 04 | 24 | |
| | వ్యాస రూప సమాధాన ప్రశ్నలు [Essay] | 06 | 04 | 06 | 24 | |
| Part–B | బహుళైచ్ఛిక ప్రశ్నలు [MCQ] | 20 | 20 | 01 | 20 | 30 నిమిషాలు. |
| మొత్తం ప్రశ్నలు | | 18+20MCQ | 16+20MCQ | – | 80 మార్కులు | **3** గంటలు |

**ముఖ్య గమనిక:**

- ప్రశ్నాపత్రం 80 మార్కులకు తయారు చేయవలెను.
- ప్రశ్న పత్రంలో పార్ట్ A కి 60 మార్కులు కేటాయించబడినది.
- పార్ట్ B కి 20 మార్కులు కేటాయించబడినది.
- పార్ట్ B కి సమాధానాలు రాయడానికి 30 నిమిషాల సమయం కేటాయించబడినది.
- విద్యా ప్రమాణాల ఆధారంగా ప్రశ్న పత్రం తయారు చేయవలెను.

విద్యా ప్రమాణం – ప్రశ్నల వారి భారత్వపట్టిక

| AS No. | విద్యా ప్రమాణాలు | భారత్వం | మార్కులు | VSAQ | SAQ | Essay | MCQ | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| **AS-1** | విషయ అవగాహన | 45% | 42 | | | | | 42 |
| **AS-2** | పాఠ్యాంశాన్ని (ఇచ్చిన ) చదివి, అర్థం చేసుకొని వ్యాఖ్యానించటం | 11% | 10 | | | | | 10 |
| **AS-3** | సమాచార నైపుణ్యాలు | 13% | 12 | | | | | 12 |
| **AS-4** | **సమకాలీన ( సామాజిక, సాంఘిక) అంశాలపై ప్రతిస్పందన** | 11% | 10 | | | | | 10 |
| **AS-5** | పట నైపుణ్యాలు | 13% | 12 | | | | | 12 |
| **AS-6** | ప్రశంస, సున్నితత్వం | 7% | 06 | | | | | 06 |
| **మొత్తం** | | 100% | **80** మార్కులు **(+12** మార్కులు **ఛాయస్)** | 6 ప్రశ్నలు (12 మార్కులు) | 6 ప్రశ్నలు (24 మార్కులు) | 6 ప్రశ్నలు 24 మార్కులు **(+12** మార్కులు **ఛాయస్)** | 20 ప్రశ్నలు (20 మార్కులు) | **80** మార్కులు **(+12** మార్కులు **ఛాయస్)** |

- ❖ PART–A లో భారత్వం 72 మార్కులకు ఇవ్వడం జరిగింది. కాని వ్యాసరూప ప్రశ్నలలో రెండు ప్రశ్నలు choice (ఎంపిక) ఉండడం వలస విద్యార్థులు 60 మార్కులకు సమాధానాలు రాయాలి.
- ❖ PART–B లో 20 ప్రశ్నలు, 20 మార్కులుంటాయి. కావున Part–A– 60 మార్కులు, Part–B–20 మార్కులు, మొత్తం మార్కులు:80
- ❖ ఒక విద్యా ప్రమాణానికి కేటాయించిన భారశాతం లో ఎలాంటి మార్పులు చేయరాదు
- ❖ ఆయా విద్యా ప్రమాణానికి కేటాయించిన మార్కుల ప్రకారమే ప్రశ్నపత్రం రూపొందించాలి.
- ❖ ఉదా విషయ అవగాహనకు :42 మార్కులు మాత్రమే ప్రశ్నపత్రంలో ప్రశ్నలు ఉండాలి . వాటిని తగ్గించడం, పెంచడం చేయరాదు.

## పార్ట్ –A

- ప్రశ్నాపత్రంలో పార్ట్ A లో మూడు సెక్షన్లు ఉంటాయి అవి .**అతి లఘు సమాధాన ప్రశ్నలు, లఘు సమాధాన ప్రశ్నలు, వ్యాసరూప ప్రశ్నలు**
- I వ సెక్షన్ లో 6 అతి లఘు సమాధాన ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకి 2 మార్కులు. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. వీటికి 3 నుండి 4 వాక్యాలలో సమాధానాలు రాయవలెను.
- II వ సెక్షన్ లో 6 లఘు సమాధాన ప్రశ్నలు ఉంటాయి. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. వీటికి 5 నుండి 6 వాక్యాలలో సమాధానాలు రాయవలెను.
- III వ సెక్షన్ లో 6**వ్యాసరూప ప్రశ్నలు**ఉంటాయి. వీటిలో 4 ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు రాయాలి. ప్రతి ప్రశ్నలకు 6 మార్కులు. వీటికి 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలురాయవలెను .

## పార్ట్ బి

- పార్ట్ బి లో 20 బహుళైచ్చిక ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకి ఒక మార్కు, మొత్తం 20 మార్కులు ఉంటాయి.
- పార్ట్ బి లోని బహుళైచ్చిక ప్రశ్నల సమాధానాలు దిద్దివేయబడిన, కొట్టివేయబడిన వాటికి మార్కులు ఇవ్వబడవు.
- పార్ట్ బి లో ఇచ్చే బహుళైచ్చిక ప్రశ్నలు భిన్నత్వంతో కూడి ఉండాలి. వివిధ రకాలైన నమూనాలలో ఉండాలి. సరి అయిన వాక్యం గుర్తించడం, సరికాని వాక్యం గుర్తించడం, సరియైన జతను గుర్తించడం, సరికాని జతను గుర్తించడం, భిన్నమైన దానిని గుర్తించడం, సరైన క్రమంలో అమర్చడం, జతపరచుట, ఫ్లో చార్ట్ మొదలగునవి ఉండాలి.
- బహుళైచ్చిక ప్రశ్నలలోని ఐచ్చికాలలోపైవన్నీ, పైవేవీ కావు, ఏ మరియు బి లాంటి ప్రశ్నలు ఇవ్వరాదు.

## సాధారణ సూచనలు :

- ప్రశ్నపత్రం తయారీలో పాఠ్యపుస్తకం లోని ప్రతి పాఠం నుండి ప్రశ్నలు వచ్చే విధముగా జాగ్రత్త తీసుకోవాలి, కానీ పాఠం వారిగా ఎటువంటి భారత్వం లేదు.
- ప్రశ్న పత్రంలోని ప్రశ్నలు ఆలోచనాత్మకంగా, open ended గా, విశ్లేషణాత్మకంగా, బట్టి విధానానికి స్వస్తి చెప్పే విధంగా ఉండాలి. విద్యార్థుల అవగాహనను అంచనావేయు విధంగా ఉండాలి .
- ప్రశ్నలు స్పష్టంగా ఏ విధమైన సందిగ్ధత లేకుండా లక్షాత్మకంగా ఉండాలి.
- విద్యా ప్రమాణం – 3) సమాచార నైపుణ్యాలలో తప్ప మిగతా ప్రశ్నలలో ఉప ప్రశ్నలు ఇవ్వరాదు.
- వివిధ రకాల ప్రశ్నలు తయారు చేయునప్పుడు సమాధానం ప్రశ్న రకానికి అనుకూలంగా తగినన్ని వాక్యాలు వచ్చే విధంగా ఉండాలి.
- ప్రశ్నలు పాఠ్యపుస్తకంలోని ‘అభ్యసనం మెరుగుపరచుకుందాం’ లోనివి యధాతథంగా అడగరాదు. ప్రశ్నల సరళిని మార్చి ఇవ్వవచ్చును.
- ప్రశ్నలు 50 % సులభంగా 30% మధ్యస్థమంగా మరియు 20% ఆలోచనాత్మకంగా ఉండాలి. ఈ రకంగా ప్రశ్నలు ప్రతిభాగంలో ఉండేలా చూసుకోవాలి.

# Social Studies – X T/M
# Blue Print for this Model Paper

| AS No. | విద్యా ప్రమాణాలు | భారత్వం | మార్కులు | VSAQ | SAQ | Essay | MCQ | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| **AS-1** | విషయ అవగాహన | 45% | 42 | 2(4M) | 2(8M) | 2(12M) | 1(18M) | 42 |
| **AS-2** | పాఠ్యాంశాన్ని (ఇచ్చిన ) చదివి, అర్థం చేసుకొని వ్యాఖ్యానించటం | 11% | 10 | --- | 1(4M) | 1(6M) | --- | 10 |
| **AS-3** | సమాచార నైపుణ్యాలు | 13% | 12 | 1(2M) | 1(4M) | 1(6M) | --- | 12 |
| **AS-4** | సమకాలీన ( సామాజిక, సాంఘిక) అంశాలపై ప్రతిస్పందన | 11% | 10 | 1(2M) | ---- | 1(6M) | 1(2M) | 10 |
| **AS-5** | పట నైపుణ్యాలు | 13% | 12 | 1(2M) | 1(4M) | 1(6M) | -- | 12 |
| **AS-6** | ప్రశంస, సున్నితత్వం | 7% | 06 | 1(2M) | 1(4M) | ----- | -- | 06 |
| **మొత్తం** | | 100% | **80** మార్కులు (**+12** మార్కులు **ఛాయస్**) | 6 ప్రశ్నలు (12 మార్కులు) | 6 ప్రశ్నలు (24 మార్కులు) | 6 ప్రశ్నలు 24 మార్కులు (**+12** మార్కులు **ఛాయస్**) | 20 ప్రశ్నలు (20 మార్కులు) | **80** మార్కులు (**+12** మార్కులు **ఛాయస్**) |

# మాదిరి ప్రశ్నాపత్రం – 2023

## సాంఘికశాస్త్రం

## (తెలుగుమీడియం)

## భాగం – A మరియు భాగం– B

**సమయం: 3.00 గంటలు** | **10వ తరగతి** | **గరిష్టమార్కులు: 80**

---

**సూచనలు:**

1. ప్రశ్నలను బాగా చదివి అర్థం చేసుకొని జవాబులు రాయండి
2. భాగం– A లో ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలను మీకు ఇచ్చిన జవాబు పత్రంలో రాయండి
3. భాగం – A జవాబు పత్రానికి ఇచ్చిన పటాన్ని జతచేయండి
4. భాగం – Bని, భాగం A జవాబు పత్రానికి జతచేయండి.
5. భాగం – A, I, II మరియు III విభాగాలను కలిగి ఉంటుంది
6. ప్రతి విభాగంలో ఇచ్చిన సూచనలను అనుసరించి సమాధానాలను స్పష్టంగా రాయండి.

---

**సమయం : 2.30 గంటలు.** | భాగం– **A** | **గరిష్టమార్కులు : 60**

**విభాగం– I** | 6 X 2 = 12 మార్కులు

1. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయండి
2. ప్రతి ప్రశ్నకు 3– 4 వాక్యాలలో సమాధానం రాయండి.
3. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు ఉంటాయి.

**1.** బాబర్ మరియు టెరాయి ప్రాంతాల మధ్య తేడాలను గుర్తించండి.

**2.** నానాజాతిసమితి ఎందుకు విఫలమైంది?

**3.** ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ఏవైనా రెండు నినాదాలు రాయండి

**4.** భారతదేశ విదేశాంగ విధానం మెరుగుదలకు సూచనలను వ్రాయండి.

**5.** తెలంగాణ అవుట్ లైన్ పటంను గీయండి.

**6.** క్రింది పట్టికను గమనించి, a మరియు b ప్రశ్నలకు సమాధానమివ్వండి.

| రాష్ట్రం | శిశుమరణాలు 1000 (2016) | అక్ష్యరాస్యత రేటు % (2011) | సెకండరీ స్థాయిలో నికర హాజరునిష్పత్తి (2013-14) |
|---|---|---|---|
| హర్యానా | 33 | 77 | 61 |
| హిమాచల్ ప్రదేశ్ | 25 | 84 | 67 |
| బీహార్ | 38 | 64 | 43 |

a. పై పట్టిక ప్రకారం శిశు మరణాలు, అక్షరాస్యతలో మరియు నికరహాజరు నిష్పత్తిలో ఏరాష్ట్రం మెరుగైన స్థానంలో ఉంది?

b. బీహార్ రాష్ట్రంలో ఎందుకు అక్షరాస్యత రేటు తక్కువగా ఉంది? ఒక కారణం రాయండి.

**విభాగం– II** **6 X 4 = 24**

**మార్కులు**

1. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయండి
2. ప్రతి ప్రశ్నకు 5 – 6 వాక్యాలలో సమాధానం రాయండి.
3. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు ఉంటాయి.

---

**7. పేరాను చదివి, అర్థం చేసుకోని, వ్యాఖ్యానించండి**

*జనాభా పెరుగుదలగురించి కొంత మంది ఆందోళనతో మాట్లాడటం మనం తరచుగా వింటుంటాం. వీళ్ళు సాధారణంగా అక్షరాస్యులై ఉంటారు. జనాభా ఎక్కువై, వనరులు తక్కువ అవ్వటంవల్ల ఇతరులు ప్రయోజనం పొందలేకపోతున్నారని వీళ్ళు అంటారు.*

**8.** భారతదేశ విభజన సమయంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు ఏమిటి?

**9.** మద్యపాన నిషేధంపై కరపత్రాన్ని తయారు చేయండి

**10.** ప్రపంచీకరణలో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర ఏమిటి?

**11.** కింది పట్టికను పరిశీలించి విశ్లేషించండి

| మొత్తం పంట వేసిన విస్తీర్ణం – మిలియన్ హెక్టార్లలో | | | |
|---|---|---|---|
| ప్రాంతం | 1955-56 | 2006-07 | పెరుగుదల % |
| ఆంధ్ర ప్రాంతం | 4.2 | 5.3 | 20 |
| తెలంగాణ ప్రాంతం | 4.8 | 5 | 5 |

**12.** ప్రపంచపటంలో క్రింది ప్రదేశాలను గుర్తించండి.

1. బ్రిటన్ 2. ఆస్ట్రియా 3. ఈజిప్ట్ 4. నాజీయిజం ఈ దేశానికి సంబంధించినది.

### విభాగం – III

**మార్కులు 4X6 = 24**

A. ఏవైనా 4 ప్రశ్నలకు సమాధానం రాయండి.

B. ప్రతి ప్రశ్నకు 8-10 వాక్యాలలో సమాధానం రాయండి.

C. ఒక్కో ప్రశ్నకు 6 మార్కులు ఉంటాయి.

---

**13.** హిమాలయ నదీవ్యవస్థను వర్గీకరించి, ఏదైనా ఒక నదీవ్యవస్థను గురించి వివరించండి.

**14.** పెద్ద మనుషుల ఒప్పందం' లోని ముఖ్యాంశాలు తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల మధ్య అపనమ్మకానికి ఏవిధంగా దారి తీశాయి?

**15.** ఇచ్చిన పేరాను చదివి అర్థం చేసుకోని వ్యాఖ్యానించండి.

సోవియట్ సైనికులు తిరిగి వెళ్ళిన తరవాత ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబాన్లు అధికారంలోకి వచ్చి తీవ్రవాద ఇస్లామిక్ ప్రభుత్వాన్ని స్థాపించారు. మతగ్రంథాలలో ఉన్న నియమాలను ప్రజలు ఖచ్చితంగా పాటించాలని ప్రజలందరినని బలవంతం చేయసాగారు.

**16.** ప్రస్తుతం పట్టణీకరణ వల్ల ఎదురవుతున్న సవాళ్ళను పేర్కొని, నివారణా మార్గాలు చూపండి.

**17.** కింది పట్టికను పరిశీలించి, విశ్లేషించండి

| పట్టిక: 1 భారతదేశంలో కార్మికుల పంపిణీ, 2017–2018 (%) | | | | | |
|---|---|---|---|---|---|
| **రంగం** | **నివాసస్థానం** | | లింగం | | **మొత్తం కార్మికులు** |
| | **గ్రామీణ** | **పట్టణ** | **పురుషులు** | **స్త్రీలు** | |
| వ్యవసాయ రంగం | 59.8 | 6.6 | 40.7 | 57.2 | 44.6 |
| పరిశ్రమల రంగం | 20.4 | 34.3 | 26.4 | 17.7 | 24.4 |
| సేవల రంగం | 19.8 | 59.1 | 32.8 | 25.2 | 31.0 |

**18.** భారతదేశపటంలో క్రింది ప్రదేశాలను గుర్తించండి

1. దక్కన్ పీఠభూమి
2. థార్ఎడారి
3. మలబార్ తీరం
4. పశ్చిమానికి ప్రవహించే ఒక నది
5. దొడబెట్ట
6. కోల్‌కతా

## భాగం – B

**సమయం**: 30. **నిమిషాలు** **మార్కులు**:20

సూచనలు:

1. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయండి
2. ఇచ్చిన నాలుగు సమాధానాల నుండి సరైన ఎంపికను ఎంచుకుని, బ్రాకెట్‌లో క్యాపిటల్ లెటర్ లో(A, B, C లేదా D) అక్షరాన్ని వ్రాయండి.
3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు ఉంటుంది.
4. సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయండి.
5. దిద్దబడిన, తొలగించబడిన లేదా కొట్టివేయబడిన సమాధానాలకు మార్కులు కేటాయించబడవు.

1. పునా ఒప్పందంపై సంతకంచేసినవారు [ ]

   A) గాంధీ – అంబేద్కర్ B) గాంధీ – నెహ్రూ

   C) నెహ్రూ – అంబేద్కర్ D) అంబేద్కర్ – వల్లభాయ్ పటేల్

2. దేశం లేదా తెగతో సంబంధం లేకుండా ఆఫ్రికన్ ప్రజలందరి ఐక్యతను ప్రోత్సహించే ఆలోచన. [ ]

   A) ప్రజాస్వామ్యం B) లౌకికవాదం

   C) ఖండాంతర ఆఫ్రికవాదం D) గణతంత్రం

3. 'ది న్యూడీల్' ఒప్పందం వీరిని ఆదుకోవడానికి ఉద్దేశించింది [ ]

   A) ప్రపంచయుద్ధాల భాదితులను B) ఆర్థికమాంద్య భాదితులను

   C) భారతదేశ విభజన భాదితులను D) వరద భాదితులను

4. MNCకి ఒక ఉదాహరణ [ ]

   A) భారతీయ రైల్వేలు B) BSNL

   C) TATA మోటార్లు D) భారతీయ తపాలాసేవ

5. భారతదేశాన్ని సమ భాగాలుగా విభజించే రేఖ [ ]

   A) ఆర్కిటిక్ వలయము B) భూమధ్య రేఖ

   C) కర్కట రేఖ D) అంటార్కిటిక వలయము

6. ప్రస్తుత భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ [ ]

A) రాజీవ్ కుమార్ B) సుశీల్ చంద్ర

C) అనూప్ చంద్రపాండే D) వై.వి. చంద్రచూడ్

7. ప్రస్తుత భారత రాష్ట్రపతి [ ]

A) రామ్‌నాథ్ కోవింద్ B) నరేంద్రమోదీ

C) ద్రౌపదిముర్ము D) తమిళిసైసౌందరరాజన్

8. కింది వాటిలో ప్రజాసౌకర్యానికి ఉదాహరణ కానిది [ ]

A) సురక్షితమైనతాగు నీరు B) విద్యుత్

C) విద్య D) విమానాశ్రయం

9. ఏ రాష్ట్రం నుండి మేఘాలయ ఏర్పడింది. [ ]

A) అరుణాచల్ ప్రదేశ్ B) అస్సాం

C) పశ్చిమ బెంగాల్ D) నాగాలాండ్

10. GDPని అంచనా వేసేటప్పుడు వీటిని పరిగణలోకి తీసుకుంటారు. [ ]

A) మొత్తం వస్తుసేవల విలువలు

B) మొత్తం అంతిమ వస్తుసేవల విలువలు

C) మొత్తం వస్తువుల విలువ మాత్రమే

D) మొత్తంసేవల విలువ మాత్రమే

11. హివారేబజార్‌లో చెరకు మరియు అరటి పండించడం పై నిషేధం విధించడానికి కారణం [ ]

A) ధరలు చాలా తక్కువగా ఉండడం

B) దిగుబడి చాలా తక్కువగా ఉండడం

C) ఈ పంటలకు ఎక్కువ నీరు తీసుకుంటాయి

D) ఈపంటలకు సరైన గిరాకీ లేదు.

12. జతపరచి సరైన దానిని ఎన్నుకోండి. [ ]

1) మహానగరాలు a) 1 మిలియన్ నుండి 10మిలియన్ల మధ్య జనాభా

2) మెట్రోపాలిటన్ b) 10 మిలియన్లకు పైగా జనాభా

3) క్లాస్ 1 నగరాలు c) 5000 నుండి 1 లక్ష మధ్య జనాభా

4) పట్టణాలు d) 1 లక్ష నుండి 10 లక్షల మధ్య జనాభా

A) 1 – a, 2 – b, 3 – c, 4 – d B) 1 – d, 2 – c, 3 – b, 4 – a

C) 1 – c, 2 – d, 3 – a, 4 – b D) 1 – b, 2 – a, 3 – d, 4 – c

13. చాలా మంది నైపుణ్యంలేని మరియు కొంత నైపుణ్యంగల కార్మికులు ఈ దేశాలకు వలసపోతున్నారు [ ]

A) యూరోపియన్ దేశాలు B) అమెరికా

C) ఆఫ్రికన్ దేశాలు D) చమురు ఎగుమతి చేసే దేశాలు

14. సిమ్లా, నైనితాల్, ముస్సోరి వంటి వేసవి విడిది స్థావరాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. [ ]

A) ఉన్నత హిమాలయాలు B) నిమ్న హిమాలయాలు

C) శివాలిక్ శ్రేణి D) నీలగిరి

15. 'చేయండి లేదా చావండి' అనే నినాదం దీనికి సంబంధించింది. [ ]

A) సహాయ నిరాకరణ ఉద్యమం. B) క్విట్ ఇండియా ఉద్యమం

C) ఖిలాఫత్ ఉద్యమం D) శాసనోల్లంఘనోద్యమం

16. కింది వాటిలో తెలంగాణకు సంబంధంలేనిది [ ]

A) పెద్దమనిషుల ఒప్పందం B) ముల్కీనిబంధనలు

C) ప్రాంతీయమండలి D) సైలెంట్ వ్యాలీఉద్యమం

17. సరిగ్గా జత పరిచిన జంటను గుర్తించండి [ ]

A) గ్రీన్ పీస్ ఉద్యమం – న్యూయార్క్

B) వర్సేయిల్స్ సంధి – పారిస్

C) సర్దార్ సరోవర్ డ్యాం – గంగానది

D) అలీనోద్యమం – లండన్

18. కింది వాటిని కాలక్రమానుగతంగా అమర్చి సరైన దానిని ఎన్నుకోండి [ ]

1. ప్రత్యక్ష కార్యాచరణ దినం
2. క్విట్ ఇండియా ఉద్యమం
3. వ్యక్తిగత సత్యాగ్రహం
4. క్రిప్స్ మిషన్

A) 1,2,3,4 B) 1,3,4,2

C) 3,4,2,1 D) 2,3,1,4

19. సరైన వాక్యాన్ని గుర్తించండి [ ]

A) U.S.A అధ్యక్షుడిని ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు

B) భారతరాష్ట్రపతిని ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు

C) భారతీయ ప్రజలకు ద్వంద్వ పౌరసత్వం ఉంది

D) ఉమ్మడి జాబితాను రాష్ట్రాలు సవరించలేవు.

20. జవహర్‌లాల్ నెహ్రూకి సంబంధంలేనిది [ ]

A) భూసంస్కరణలు B) రాజభరణాలరద్దు

C) సహకార వ్యవసాయ సంఘాలు D) స్థానిక ప్రభుత్వాలు

-X-X-X-X-